## రైతులు అవసరం మేరకే

# యూరియా వినియోగించాలి

- భూసారం కాపాడుకోవడం
- ప్రతి రైతు బాధ్యత

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**వుదయం, ఖమ్మం/ రఘునాథపాలెం :**



సాగు ఖర్చులు తగ్గుతూ ఆదాయం పెరిగేలా నూతన పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. వ్యవసాయ డ్రోన్ వినియోగించి పురుగుల మందులు మోతాదులో మాత్రమే చల్లడం ద్వారా భూసారం పెరుగుతుందని, యూరియా వినియోగం తగ్గుతుందని పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. కెమికల్స్ ఉన్న ఎరువులు వాడకం అధికం కావడం వల్ల పురుగుల మందులు అవసరం ఉంటుందని, రైతులు క్రమ పద్ధతిలో సహజ పద్ధతులలో సాగు చేయడం వైపు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. బోగస్ కంపెనీలు హెచ్.డి. విత్తనాల పేరిట నకిలీ విత్తనాలు రైతులకు అందించడం వల్ల చాలా నష్టపోతున్నారని మంత్రి తెలిపారు.

వ్యవసాయ డ్రోన్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు శిక్షణ అందించి, వారికి సబ్సిడీపై అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని అన్నారు. శాటిలైట్ వినియోగించుకుంటూ తెగులు ఎక్కడ ఉందో గుర్తించి అక్కడ మాత్రమే పురుగుల మందు వినియోగించేలా పైలెట్ ప్రాజెక్టు అగ్రి వాస్ కంపెనీతో అమలు చేస్తున్నామని అన్నారు. మన పంట పొలాల ఆరోగ్య పరిస్థితిల గురించి రైతులు తెలుసుకోవాలన్నారు. సాయిల్ టెస్టింగ్ రికార్డులను అప్ డేట్ చేస్తూ ప్రతి రైతుకు వివరాలు అందించే విధానం ప్రవేశపెడుతున్నామని అన్నారు. రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట నాట్లు వేయడం, పురుగుల మందు చల్లడం వంటి అనేక రకాలుగా వ్యవసాయ డ్రోన్ వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు అధికంగా యూరియా వాడితే పంట పండే శక్తి భూమి కోల్పోతుందని, దీనిని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని, ప్రతి రైతు తమ భూమి యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగు పర్చుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, కొంతమంది రైతులు ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల యూరియా వినియోగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇదే పద్ధతి కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ భూములలో గడ్డి కూడా మొలవదని, రైతులను నాశనం చేసే రాజకీయాలు మనకు అవసరం లేదని అన్నారు.

ఎరువుల ధరలు క్రమబద్ధీకరణ ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని, కాంప్లెక్స్ ధర 1800,యూరియా ధర 260 ఉండటంతో అధికంగా యూరియా వాడటం జరుగుతుందని అన్నారు. రైతులు యూరియా అవసరానికి మించి వినియోగించకుండా అధికారులు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. మన దగ్గర చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉంటారని, వారికి అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత వచ్చే విధంగా కంపెనీలు కృషి చేయాలని మంత్రి తెలిపారు. వరి, పత్తి, మిర్చి పంటల సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో కొనసాగుతుందని, భవిష్యత్తులో మన భూమి భూసారం కోల్పోకుండా కాపాడుకుంటూ వ్యవసాయం కొనసాగించాలని మంత్రి పేర్కొన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పంట దిగుబడులు పెరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సాగులో యూరియా, పురుగుల మందు వాడకం చాలా తగ్గించాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రోన్ ల ద్వారా వ్యవసాయ రంగంలో ఎటువంటి లాభాలు ఉంటాయి అనే అంశాలను రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రోన్ వినియోగం ద్వారా కూలీల కొరత సమస్య తగ్గుతుందని, ఎంత అవసరమో అంతే యూరియా పొలాల్లో వాడటం వల్ల మన భూముల సారం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, చింతగుర్తి సర్పంచ్ ప్రియాంక, బైయర్ కంపెనీ ప్రతినిధులు నాయుడు, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరతలేదు

జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**వుదయం, ఖమ్మం :**

జిల్లాలో ప్రస్తుతం 9 వేల 844 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని, ఎటువంటి కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 9 వేల 844 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు రైతులకు 32 వేల 793 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.



## చైనా మాంజా విక్రయిస్తే కేసులు నమోదు

వేంసూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వేణుమాధవ్

**వుదయం, వేంసూర్ :**

గాలిపటాలు విక్రయించే దుకాణ యజమానులు చైనా మాంజ విక్రయించినా వినియోగించినా కేసులు నమోదు చేస్తాం అని వేంసూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎం వేణుమాధవ్ హెచ్చరించారు. సోమవారం వేంసూరు మండలంలోని గాలిపటాలు, మాంజ విక్రయించే దుకాణాలను తనిఖీ చేశారు. ఏ దుకాణంలో కూడా చైనా మాంజా విక్రయించడం లేదని యజమానులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చైనా మాంజ వాడటం వల్ల వాహనదారులకు ప్రమాదవశాత్తూ మెడకు తగులుకుని గాయాల పాలు అయిన సంఘటనలను వివరించి, మనుషుల, మూగ జీవాల ప్రాణాలకు హాని కలిగించే చైనా మాంజ ను నిషేధించడం జరిగిందని, ఎవ్వరు కూడా చైనా మాంజాను విక్రయించ వద్దని సూచించారు. సంక్రాంతి పండుగ సంబరాల సందర్భంగా పిల్లలు, యువకులు, పెద్దలు సరదాగా సాంప్రదాయ పద్ధతిలో సాధారణ దారాలతో గాలి పటాలు ఎగురవేసి ఉత్సాహంగా , ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా మండల ప్రజలకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పక్షుల ప్రాణరక్షణకు బాధ్యతగా వ్యవహరించాలి

సీఐ వెంకటేశ్వరరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని

**వుదయం, పినపాక :**



సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగుర వేసే ఉత్సాహంతో పాటు పక్షుల ప్రాణరక్షణకు కూడా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అటవీ, పోలీస్ శాఖలు పిలుపునిచ్చాయి. సోమవారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామంలో ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని కలిసి అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని మాట్లాడుతూ పతంగులు ఎగురవేసేందుకు కేవలం కాటన్ దారాలనే ఉపయోగించాలని సూచించారు. సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చైనా మాంజాను అమ్మినా, నిల్వ చేసినా లేదా రవాణా చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చైనా మాంజా అక్రమ వ్యాపారంలో పట్టుబడితే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. చైనా దారం అమ్మకం లేదా నిల్వకు సంబంధించిన సమాచారం ఉంటే 040-23231440 లేదా 1800-425-5364 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌తో పాటు అటవీ శాఖ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

టౌన్ ఎస్ఐ కిషోర్

**వుదయం, మధిర :**



మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రమేష్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని టౌన్ ఎస్ఐ కిషోర్ వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు. దీనిలోని భాగంగా మధిర ఆర్వీ కాంప్లెక్స్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై కిషోర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు మైనర్లకు వాహనాలు ఎవరు ఆదోని తల్లిదండ్రులను కోరారు. ఈ సంక్రాంతి సెలవుల కారణంగా మైనర్ లు ఇష్టానుసారం ట్రాఫిక్ రూల్స్‌ను పాటించకుండా రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, బ్లూ కోర్ట్ సిబ్బంది ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల మురిపెం..

# సంక్రాంతి సంబురం!

- అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు'
- తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు
- విజేతలకు బహుమతులు అందజేసిన

మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి

**వుదయం, ఖమ్మం :**



తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనుల విందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్‌లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగు రంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు. మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: లక్ష్మీప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్లు దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగా ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వుదయం, సూర్యాపేట :**

సూర్యాపేట జిల్లా ప్రభుత్వ దవాఖానను కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఎస్పీ కే నరసింహాతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వైద్యులు,అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని జాతీయ రహదారి 65 మీదుగా ఎక్కువ వాహనాలు ప్రయాణం చేస్తున్నాయని అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే తక్షణమే వైద్య సేవలు అందించేలా అన్ని రకాల వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఆదేశించారు. ఫార్మసీ స్టోర్ పరిశీలించి అన్ని రకాల మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని, మెడిసిన్స్ అయిపోకముందే తెప్పించుకోవాలని సూచించారు. ఏరకమైన జబ్బుతో ఇబ్బంది పడుతున్న వారు ఓపీ సేవలు తీసుకుంటున్నారని కలెక్టర్ వైద్యులను అడగగా సాధారణ జ్వరం, జలుబు తో ఇబ్బంది పడుతున్న వారు వస్తున్నారని వైద్యులు వివరించారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ ఎంఓలు గీతవాణి, వినయ్, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

డీఎస్పీ శివరాంరెడ్డి

**వుదయం, నకిరేకల్ :**

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని.. వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని లక్ష్యం వైపు ప్రయాణించాలని డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. మండలంలోని చందుపట్ల గ్రామంలో వివేకానంద యువజన మండలి ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకుని సోమవారం డ్రగ్స్ నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని స్వామి వివేకానంద , భరత మాత చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్త వయస్సులో యువత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని సాధించడానికి నిరంతరం కష్టపడి సాధించాలని సూచించారు. మత్తు పదార్థాలు ఎవరైనా సేవిస్తే సమాచారం పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వారి పేర్లను బహిర్గతం చేయమని పేర్కొన్నారు. ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం అంధకారమై జైలు జీవితాన్ని గడపాల్సివస్తుందన్నారు. వివేకానంద యువజన మండలి ఆధ్వర్యంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వివేకానంద యువజన మండలి అధ్యక్షుడు కొండ కోటేశ్ అధ్యక్షతన జరిగి ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్, ఎస్ఐ క్రష్ణమా చారి, మై భారత్ ఉమ్మడి జిల్లా కో ఆర్డీనేటర్ రాజేష్, సర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి, ఉప సర్పంచ్ ఓర్సు మంజులశ్రీను, కార్యదర్శి కత్తుల మధు, మేరా భారత్ అకౌంటెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**వుదయం, కోదాడ :**

రాష్ట్రంలో అమలు గాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు ఏళ్ళు గడుస్తున్న హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. ఇటీవల జరిగిన దాడుల సంస్థ ఎన్నికల్లో కోదాడ మండలంలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులను సన్మానించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రజల భావిస్తున్నారన్నారు. ఎన్నిక ఏదైనా బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. ఉత్తమ్ దంపతులకు కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వమని గత 10 ఏండ్లుగా అన్ని వర్గాలను ఆదుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిన బిఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని కొనియాడారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు శ్రీకాంత్, మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, గంటా శ్రీనివాసరావు, దొంగల లక్ష్మీనారాయణ, బ్రహ్మం, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

టీడీపీ నాయకుడు వాసిరెడ్డి రామనాథం

**వుదయం, మధిర :**



మధిర మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల్లో వార్డుల్లో పోటీచేయటానికి టిడిపి సిద్ధంగా ఉందని, ఖమ్మం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిడిపి పట్ల ప్రజల్లో సానుకూలత బాగా పెరిగిందని, టిడిపి సారథ్యంలో మధిర మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం ఉండాలని దిశానిర్దేశం చేశారు. మధిర మునిసిపాలిటీ కైవసం చేసుకునే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి మాజీ కార్యదర్శి వేమూరి సునీల్,తెలుగు యువత రాష్ట్ర నాయకులు యలమంచిలి శివ, మధిర రూరల్ టిడిపి అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు,మహిళా నాయకురాలు మేడేపల్లి రాణి, మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, టిడిపి నాయకులు గద్దల ప్రకాశరావు, పాశం రామనాథం, చటారి ముసిలి, వాసిరెడ్డి ఉపేంద్ర, చిరపంజి ఆశీర్వాదం, వేల్పుల కొండ, రావూరి రంగయ్య, మేదరమెట్ల నవీన్, తుళ్లూరి శ్రీనివాసరావు,అనిల్, కొర్లగంటి మాధవరావు, నాగులంచ శ్రీను, యడవల్లి శ్రీధర్, పోతినేని సాయి, పోతినేని కోటేశ్వరరావు, జమ్ముల కోటేశ్వరరావు, మైనీడి జగన్మోహన్ రావు, గద్దం రమేష్, మాచర్ల శ్రీనివాసరావు, చెన్నం స్వామి, వీరవల్లి కోటేశ్వరరావు, ములకలపల్లి వినయ్, గద్దం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## చౌడవరంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

**వుదయం, వేంసూర్ :**

వేంసూరు మండల పరిధిలోని చౌడవరం గ్రామపంచాయతీలో నల్లిబోయిన చిన్న కృష్ణ, అంజమ్మ, గొర్ల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి గ్రామ పంచాయతీ పక్కన గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం 6 గంటలకు భోగి సంబరాలు ప్రారంభం, ఉదయం ఏడు గంటలకి అల్పాహార విందు ఏర్పాటు చేయు నున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు హాజరు కానున్నారు. ఈ పోటీలో గెలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.3వేల నగదు గొర్ల భాను చంద్ర రెడ్డి (రామాలయ కమిటీ అధ్యక్షులు ) రెండో బహుమతిగా రూ.2 వేల నగదు మారిశెట్టి నరసింహారావు (యూత్ లీడర్) మూడవ బహుమతి వెయ్యి రూపాయలు కొప్పుల మురళి (యూత్ లీడర్ -రాజు గూడెం) వారు బహుమతులు విజేతలకు అంద చేయుచున్నారు. దీనితో పాటుగా ఐదు కాన్సోలేషన్ బహుమతులు గొర్ల సత్యనారాయణ రెడ్డి (చౌడవరం ఉప సర్పంచ్) ప్రధానం చేయు చున్నారు. ఈ ముగ్గుల పోటీలో కమిటీ వారిదే తుది నిర్ణయం, అయితే ఎవరి ముగ్గులు రంగులు వారే తెచ్చుకోవాలని తెలిపారు.

## కౌండిన్య గౌడ్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

**వుదయం, దమ్మపేట :**

దమ్మపేట కౌండిన్య గౌడ్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేశారు. జడ్జెస్‌గా దార రాణి, బృందానికి, పండుగ సంబరాలులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పానుగంటి సందీప్, యార్లగడ్డ మణికంఠ, యార్లగడ్డ చంద్రశేఖర్, పానుగంటి మణికంఠ, గొల్లపల్లి వెంకటేష్, యార్లగడ్డ రాజా, యార్లగడ్డ హరిబాబు, చిలుకుబత్తుల విజయ్, వీరంకి బాబీ, పానుగంటి భార్గవ్, పానుగంటి గణేష్, మిడత శ్రీను, మిడత వేణు, యార్లగడ్డ ప్రకాష్, మయూరి శ్రీకాంత్, మయూరి హర్ష, మట్టా మధు, సింహాద్రి సాయి, పానుగంటి భార్గవ్ యార్లగడ్డ రాము, యార్లగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నరు.






## డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**వుదయం, మధిర :**

మధిర నియోజకవర్గ అభివృద్ధి సారథి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర పట్టణంలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు, ఖాభారస్థాన్ (శ్మశాన వాటిక) అభివృద్ధికి రూ.16 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధిర పట్టణ ముస్లిం సోదరులు మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ సంతోషం వ్యక్తం చేస్తూ భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షుడు షేక్ రబ్బాని, షేక్ బాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్ అలీ పాషా, మైబు, నజీర్, నూర్ మొహమ్మద్, ఇస్మాయిల్, గౌసుద్దీన్, అబ్దుల్లా, మోయిన్, నబీ, ఫైజుల్ల, యాకూబ్, సల్మాన్ గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.



## వైరాలో రోడ్డు భద్రతపై అవగాహన

**వుదయం, వైరా :**

వైరాలో రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంను అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దినేష్ సోమవారం నిర్వహించారు. అసిస్టెంట్ మోటర్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ దినేష్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటో డ్రైవర్‌తో పాటు నలుగురు మాత్రమే ఆటోలో ప్రయాణించాలని, ఎక్కువమంది ప్రయాణికులను ఆటోలో ఎక్కించకూడదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్పార్టకస్, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రావు, సిబ్బంది కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## చామర్తికి ఘన నివాళి

**వుదయం, దమ్మపేట :**

సిపిఎం పార్టీ నాయకుడు చామర్తి పుండరీకాక్ష శాస్త్రి 30వ వర్ధంతి సందర్భంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో ఘన నివాళులర్పించారు. మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. పుండరీకాక్ష శాస్త్రి చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ దమ్మపేట టౌన్ కార్య దర్శి కొప్పుల శ్రీనివాసరావు, బోగ్యం నరసింహ రావు, కొలిక్కి పోగు శ్రీనివాసరావు, కామినేని రమేష్, శీలం శ్రీనివాస్ రావు, కె రాజు బిరాజు, కే.ప్రసాద్, గోపాల రావు, సత్యనారాయణ, మల్లా సత్యం, పుండరీకాక్ష శాస్త్రి కుమారుడు, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి పాల్గొన్నారు.



## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

కోదాడ రూరల్ ఎస్సై మల్లయ్య

**వుదయం, కోదాడ :**

ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కోదాడ రూరల్ ఏఎస్ఐ మల్లయ్య అన్నారు. సోమవారం కొమరబండ వై జంక్షన్లోని మారుతి సుజుకి షోరూం ప్రాంతంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లో సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోవద్దని మీ వ్యక్తిగత సమాచారం బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఏటీఎం పిన్, సివివి నెంబర్లను ఎవరితో షేర్ చేసుకోవద్దని, వ్యక్తిగత సమాచారం అడిగినట్లయితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉపేందర్‌రెడ్డి, సరిత శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు వాడాలి

కోదాడ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జిలాని

**వుదయం, కోదాడ :**



లారీ యజమానులు వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు తప్పనిసరిగా వేయించాలని కోదాడ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జిలాని అన్నారు. సోమవారం కోదాడ ఖమ్మం రహదారిపై లారీ యజమానులకు రిఫ్లెక్టివ్ టేపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిలానీ మాట్లాడుతురాత్రి సమయాల్లో జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్ లు ఉపయోగపడతాయన్నారు. డ్రైవర్లు అలసట అనిపించిన వెంటనే వాహనాన్ని పక్కకు ఆపి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. నిద్ర మత్తులో వాహనాలు నడిపి కుటుంబాలకు దూరం కావొద్దన్నారు. కార్యక్రమంలో మోటార్ వాహన ఇన్‌స్పెక్టర్ జీఆర్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**వుదయం, జాజిరెడ్డిగూడెం :**




సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో సోమవారం నాడు స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వారి పటానికి పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి బీరవోలు నవీన్‌రెడ్డి, మాగి నాగయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, జాజిరెడ్డిగూడెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లాల ఖాజా, వార్డు సభ్యులు బొల్లం సైదులు , ఎల్లంల కొమురెల్లి కుంభం సత్తయ్య, కొప్పుల సత్తిరెడ్డి, నర్సింగ, లింగయ్య, రింగు నరహరి, బోయపల్లి వీరయ్య, పోల్లబోయిన వెంకన్న, రేణికుట్ల మహేష్, పలువురు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద దేశానికి స్ఫూర్తి...

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డు లో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు మనకందరికీ ఆదర్శం అన్నారు నిర్వీర్యమైన భారత జాతిలో చైతన్యం నింపిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని కొనియాడారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గత సంవత్సర పోలీస్ పనితీరుపై సమగ్ర సమీక్ష...

**పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి...**

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు సిబ్బందికి ప్రశంసా ప్రోత్సాహకాలు...**

**ఇయర్లీ క్రైమ్ మీటింగ్‌లో జిల్లా ఎస్పి కీలక ఆదేశాలు...**

జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఇయర్లీ క్రైమ్ మీటింగ్ సమావేశంలో గడిచిన సంవత్సరంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు ఇతర విభాగాల పని తీరుపై జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సమగ్రంగా సమీక్షించారు వివిధ రకాల నేరాలలో చోటు చేసుకున్న హెచ్చు తగ్గులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు గత 2024 సంవత్సరంతో పోల్చితే 2025 సంవత్సరంలో నేరాల తగ్గుదల కనబరిచారని దీనికి కృషి చేసిన అధికారులను అభినందించారు గత సంవత్సరంతో పోలిస్తే గ్రేవ్ కేసులను చాలా వరకు నియంత్రించగలిగామన్నారు పెరిగిన నేరాలపై కారణాలను విశ్లేషించి పెండింగ్ కేసులను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు గడిచిన సంవత్సరం పోలీస్ స్టేషన్‌ల పని తీరు కేసుల దర్యాప్తులో సాధించిన పురోగతిని సమీక్షించుకుంటూ రానున్న రోజుల్లో మరింత దృఢ సంకల్పంతో పని చేయాలని సూచించారు పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు స్పష్టమైన ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు డీఎస్పీలు సీఐలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తరచూ తనిఖీ చేసి నమోదైన కేసుల స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్ఐ లకు దర్యాప్తుపై



అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు

**మహిళలు చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి...**

మహిళలు బాలికలు చిన్న పిల్లలపై జరిగే నేరాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని నిందితులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళల భద్రతకు సంబంధించి నమోదయ్యే కేసులను అత్యంత ప్రాధాన్యతతో విచారించాలని బాధితులకు వెంటనే న్యాయం అందేలా దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు

**నేర నివారణకు చర్యలు**

సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీ భాగంగా ప్రతి పట్టణం కాలనీ గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలు వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు భూతగాదాలు పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీ షీట్లు ఓపెన్ చేయాలని సూచించారు **అక్రమ వ్యాపారాలపై ఉక్కుపాదం** చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అక్రమ వ్యాపారాలపై నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా రాష్ట్ర సరిహద్దుల నుండి గంజాయి సరఫరా చేసే మూలాలు కీలక వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో డీఎస్పీలు వెంకటరమణ రఘు చందర్ రాములు ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీఖాన్ రవీందర్ శ్రీనివాస్ కిరణ్ కుమార్ వేణు సైదులు సీఐ లు సుధాకర్ కరుణాకర్ రామ్ నరసింహారెడ్డి సురేష్ రవి అనిల్ ఎస్ఐ లు డిసిఆర్బి ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు

# అయిలాపూర్ గ్రామంలో నూతన క్రికెట్ మైదానం ప్రారంభం...

కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ఎసిసి క్రికెట్ క్లబ్ గత పది సంవత్సరాల నుండి క్రికెట్ మైదానం కావాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అది తీరని కలగానే ఉండగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గ్రామ సర్పంచిగా రామకృష్ణను గెలిపిస్తే తప్పకుండా క్రీడా మైదానం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అందులో భాగంగా రామకృష్ణ గెలుపొందడంతో వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి గ్రామంలోని ఏడెకరాల స్థలమును సర్వేయర్ తో హద్దులు చేయించి అట్టి భూమిని మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దాతల సహాయంతో మోరంపోసి చదును చేసి సిద్ధం చేయగా పట్టి మైదానాన్ని సోమవారం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎసిసి క్లబ్ యువకుల చిరకాల కోరిక క్రికెట్ మైదానంను యువతకు స్ఫూర్తి అయిన వివేకానంద జయంతి రోజున ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు యువకులు అందరూ క్రీడల్లో రాణించి జిల్లా రాష్ట్రస్థాయిలోనే పేరు ప్రఖ్యాతులు పొందాలని సూచించారు అదేవిధంగా ఇట్టి మైదానానికి స్వామి వివేకానంద స్టేడియం గా నామకరణం చేయాలని పిలుపునిచ్చారు ఇట్టి క్రికెట్ మైదానం కోసం విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం నిర్వాహకులు కార్యక్రమానికి వచ్చిన అతిథులకు సన్మానించి మెమొంటోలను అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి శేఖర్ రావు స్థానిక సర్పంచ్ ద్యావనపల్లి రామకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య వార్డు సభ్యులు సీనియర్ నాయకులు గంగాధర్ గౌడ్ కురుమ తిరుపతి అజయ్ రెడ్డి పుల్లారెడ్డి హనుమక్క పద్మ రాకేష్ రెడ్డి మహేష్ అది వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యువత స్వామి వివేకానంద బోధనలు ఆదర్శంగా తీసుకోవాలి...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**






జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో స్వామి వివేకానంద విగ్రహానికి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం చీఫ్ మినిస్టర్ కప్ అవగాహన లో భాగంగా టార్చ్ ర్యాలీని ప్రారంభించారు ఇట్టి ర్యాలీ జగిత్యాల పట్టణం నుండి జగిత్యాల జిల్లా వివిధ మండలాలలో కొనసాగుతుందనీ తెలిపారు ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అన్నారు యువత చెడు అలవాట్లకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల ద్వారా తన భవిష్యత్తును మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల ఆసక్తి పెంచుటకు గత రెండు సంవత్సరాలుగా చీఫ్ మినిస్టర్ కప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ యువత లక్ష్య సాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని సమాజ సేవను తమ జీవిత లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు వివేకానందుని ఆలోచనలు నేటి యువతకు దిశా నిర్దేశకమని విద్య క్రీడలు సేవా కార్యక్రమాల ద్వారా సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు చీఫ్ మినిస్టర్ కప్ 2025 ఈనెల 17 నుండి ఫిబ్రవరి 23 వరకు గ్రామ పంచాయతీల నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రవి కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ క్రీడలకు సంబంధించిన కోచులు క్రీడాకారులు యువకులు విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి...

**పలు సమస్యలపై వినతులు స్వీకరణ...**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 36**

జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను అదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ ఆర్డీఓ లతో కలిసి స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని




అధికారులను ఆదేశించారు

కాగా తేదీ 12 01 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ జగిత్యాల కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవో లు మధు సూదన్ జీవాకర్ రెడ్డి శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం...

**కౌన్సిలర్ కోసం దరఖాస్తుల స్వీకరణ...**

**ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల జనవరి 11 (వుదయం ప్రతినిధి) ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సూచన మేరకు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం కోరుట్ల పట్టణ మున్సిపాలిటీకి సంబంధించిన వార్డు కౌన్సిలర్ కోసం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు 33 వార్డుల కలిసి సుమారు 200 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు జువ్వాడి కృష్ణారావు తెలిపారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎవరికి టికెట్ వచ్చిన సమన్వయంతో ఏకతాటిపై



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కూడా రాబోయే రోజుల్లో తప్పకుండా ఏదో ఒక అవకాశం కల్పిస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ గా దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద జయంతి వేడుకలు...

**వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గోపాల్ రెడ్డి మారుతి**




కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) కథలపూర్ మండలం సిరికొండ గ్రామంలో హిందూ యువసేన (రుద్ర సేన)యూత్ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వేములవాడ నియోజకవర్గ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మాల్యాల మారుతీ సర్పంచ్ ముదం రవి ఉప సర్పంచ్ చిట్యాల మల్లయ్య పేస్ చైర్మన్ కందారి జీవన్ రెడ్డి లుస్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేముల వాడ నియోజకవర్గ నాయకులు గోపాల్ రెడ్డి కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి సర్పంచ్ ముదం రవి ఉప సర్పంచ్ చిట్యాల మల్లయ్య పేస్ మాజీ చైర్మన్ కందారి జీవన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద జయంతి వేడుకలు...

**వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గోపాల్ రెడ్డి మారుతి**



కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) కథలపూర్ మండలం సిరికొండ గ్రామంలో హిందూ యువసేన (రుద్ర సేన)యూత్ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వేములవాడ నియోజకవర్గ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మాల్యాల మారుతీ సర్పంచ్ ముదం రవి ఉప సర్పంచ్ చిట్యాల మల్లయ్య పేస్ చైర్మన్ కందారి జీవన్ రెడ్డి లుస్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేముల వాడ నియోజకవర్గ నాయకులు గోపాల్ రెడ్డి కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి సర్పంచ్ ముదం రవి ఉప సర్పంచ్ చిట్యాల మల్లయ్య పేస్ మాజీ చైర్మన్ కందారి జీవన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# వడ్డే ఓబన్న 219 వ జయంతి వేడుకలు...

జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాంపూర్ గ్రామంలో స్వాతంత్ర సమర యోధుడు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 219 వ జయంతి సందర్భంగా రాంపూర్ గ్రామ 10 వ వార్డులో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు అనంతరం ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి వడ్డే ఓబన్న విగ్రహానికి భూమి పూజ చేశారు అనంతరం కేక్ కట్ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వడ్డెర యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోదాసు జలంధర్ మాట్లాడుతూ వడ్డె ఓబన్న ఆశయ సాధన కి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ తెలిపారు అలాగే త్వరలో



వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ నిర్వహించనున్నట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వడ్డెర యువజన సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బోదాసు పరుశరామ్ జిల్లా అధ్యక్షులు బోదాసు నర్సయ్య జిల్లా ప్రచార కార్యదర్శి పిట్ల వెంకటేష్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు గుర్రం తిరుమలేష్ మల్యాల మండల అధ్యక్షులు పిట్ల వెంకటేష్ గ్రామ ఉప సర్పంచ్ దున్నపోతుల మహేష్ నాయకులు నల్ల తిరుపతి రెడ్డి బోదాసు సతీష్ బోదాసు శంకర్ పల్లపు గణేష్ పల్లపు మైసయ్య దుంపల రాజం పల్లపు శ్రీకాంత్ పల్లపు రవి దుంపల ఎల్లయ్య పల్లపు బండ్ల నర్సయ్య దున్నపోతుల మల్లేష్ రాజ్ కుమార్ పల్లపు కిరణ్ అభిషేక్ శేఖర్ నాంపల్లి కిషోర్ దుంపల నర్సయ్య రాజు పల్లపు అరవింద్ పేరుమల్ల సంతు గండికోట స్వామి పల్లపు లచ్చయ్య జేరిపేటి సాగర్ పల్లపు వీరేష్ బోదాసు హనుమంతు పల్లపు అంజన్న వడ్డెర యువత వడ్డెర సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# అంతిమయాత్రలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో సోమవారం మృతి చెందిన కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు నీలగిరి విజయలక్ష్మి మోహన్ రావు ల మామ అలాగే కోరుట్ల పట్టణానికి చెందిన ఈనాడు పాత్రికేయులు సురేష్ మాతృమూర్తి మృతి చెందగా వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు అలాగే కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన ఇరువురు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇట్టి పరామర్శలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్



జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని సోమవారం దర్శించుకున్నారు ఆలయానికి వచ్చిన వడ్డేపల్లి రాంచందర్ ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజగౌడ్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ లు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిపారు ఆలయ అభివృద్ధి సౌకర్యాలపై అధికారులతో చర్చించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు భద్రత నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు ఆలయ ప్రశాంత వాతావరణాన్ని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు మల్యాల తహసిల్దార్ వసంత తదితరులు పాల్గొన్నారు

## గోదారంగనాథుల కల్యాణంలో జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం గోదా రంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఇట్టి కళ్యాణ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గోదారంగనాథుల కృపాకటాక్షాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు అలాగే ఆలయ ప్రాంగణంలో సిసి నిర్మాణానికి 5 లక్షల రూపాయల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు ఆలయ ప్రధానార్చకులు సేనాపతి ప్రవీణ్ కృష్ణచంద్ర కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎగిసి పడే సముద్ర కెరటాలు నాకు ఆదర్శం... స్వామి వివేకానంద...




జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) దేశ ఖ్యాతిని నాలుగు దిశల చాటిన చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జగిత్యాల పట్టణంలోని 49వ వార్డ్ లోగల స్వామి వివేకానంద విగ్రహానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి నివాళులర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ భారతదేశంలో ప్రఖ్యాత సిద్ధిగాంచిన ఆధ్యాత్మిక నాయకులు మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప జ్ఞాని మన స్వామి వివేకానంద జయంతి ని ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని జరుపుకుంటారు ఇదే రోజున జాతీయ యువజన దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు ఎందుకంటే వివేకానందునికి యువతతో చాలా లోతైన అనుబంధం ఉంది అందుకే తన పుట్టినరోజు యువతకు అంకితం ఇవ్వబడింది ఇప్పటికి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటారు యువతను సరైన మార్గంలో నడిపించేందుకు తాను ఎన్నో విజయ రహస్యాలను అందరితో పంచుకున్నారు ఆయన ఆలోచనలు ఆశయాలను అనుసరించిన వారి వ్యక్తిత్వం కచ్చితంగా మారుతుందని అంతేకాదు మీలో సానుకూల మార్పులు కూడా వస్తాయన్నారు ఈ సందర్భంగా వివేకానందుడు యువతను ప్రేరణ నిచ్చే సూక్తులు స్ఫూర్తి వంతమైన సందేశాలు ఎన్నో ఉన్నాయని ఈ విశ్వంలో ప్రతి ఒక్క దేశం ప్రతి ఒక్క వ్యక్తి స్వామి వివేకానందుని ఎంతగానో గౌరవిస్తారని ఎందుకంటే భారతదేశం తరుపున అమెరికా వెళ్లి అక్కడి ప్రజలందరికీ చేత తన మాట తీరుతో అందరి చేత శభాష్ అనిపించుకున్నారు మనదేశంలో ఆధ్యాత్మిక విషయాల గురించి సనాతన ధర్మం గురించి విశ్వానికి ఎంతో చక్కగా వివరించారు వారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారికి నివాళు లర్పించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బీజేపీ అధ్యక్షులు కొక్కు గంగాధర్ జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకొండ రాజన్న మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ ముద్దం రాము మరిపెల్లి సాగర్ మేడిపల్లి పుష్ప రెడ్డి గాదాసు రాజేందర్ భోగ రాజు కుమార్ దూరిశెట్టి మమత సింగం పద్మ మామిడాల కవిత కడార్ల లావణ్య పిండేరు భాను ప్రియ నక్క జీవన్ కొక్కుల ధర్మేందర్ కుక్కల శ్రీకాంత్ బిజెపి జగిత్యాల్ పట్టణ జిల్లా పదాధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్‌కుర్వ గోవిందమ్మసొంత నిధులతో స్కూల్ లో మరుగుదొడ్ల నిర్మాణం పనులు ప్రారంభించిన సర్పంచ్





గద్వాల జనవరి 12 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం కోతులగిద్ద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అంటే అరకొర వసతులు అపరిశుభ్ర వాతావరణం.. కనీస మౌలికసతులు కరువు.. శిథిలావస్థకు చేరిన భవనాలు కనిపిస్తుంటాయి. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు ఆ గ్రామ సర్పంచ్ ఊరికి ఇచ్చిన మాటను నిలబెట్టుకొన్నారు. ధరూర్ మండలం కోతులగిద్ద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ కుర్వగోవిందమ్మ సమస్యల పరిష్కారానికి కార్యచరణ రూపొందించి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ గోవిందమ్మ స్పందించి మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకు వచ్చారు. సర్పంచ్ సొంత నిధులు వెచ్చించి మరుగుదొడ్డి తో పాటు ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభించారు. సర్పంచ్ ఔదార్యానికి గ్రామ ప్రజలు అభినందించారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



మహబూబ్ నగర్ జనవరి 12( వుదయం ప్రతినిధి)యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు.సోమవారం సాయంత్రం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిఎస్ రామకృష్ణారావు హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా ఉ పముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ,జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం పెద్దాయి పల్లి లో,దేవరకద్ర నియోజకవర్గం సి.సి.కుంట మండలం ధమగ్న పూర్ లో పనులు ప్రారంభమై ప్రగతి లో నున్నట్లు,మహబూబ్ నగర్ లో భూమి గుర్తించి శంకుస్థాపన కు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంతకుముందు సి ఎస్. రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేదా పరిశీలన చేసుకోవాలని సూచించారు. సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేందుకు పర్యవేక్షణ కు నోడల్ అధికారులను నియమించాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫోటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,సి. ఎం.ఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 52 ఫిర్యాదులు




మహబూబ్ నగర్ జనవరి 12 (వుదయనీ ప్రతినిది) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా భూ భారతీ కి సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశం లో జడ్.పి సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్.డి.ఓ నవీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేరణ యూత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు...

**ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో ప్రేరణ యూత్ ఆధ్వర్యంలో సోమవారం వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానందుని సూక్తులు ఆశయాలు నేటి యువతకు ఆదర్శనీయ మని యువతకు విద్య తో పాటు క్రీడలు అవసరం అన్నారు నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు గురువులు కూడా విద్యార్థులను విద్య తో పాటు ఇతర ఆటలు సాంకేతికత అవకాశాలపై దృషి పెట్టించి తీర్చిదిద్దాలన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గంగారావు చిత్రపటానికి నివాళు లర్పించిన జువ్వడి కృష్ణారావు



కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ కు చెందిన జోగినిపల్లి రంగారావు ఇటీవల మృతిచెందగా సోమవారం కరీంనగర్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

# ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు...



కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వయనాడు పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం కార్యక్రమానికి హాజరైన పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు

ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు నయీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అలిశెట్టి రచనలు ఎందరికో స్ఫూర్తిని నింపాయి

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో అంగడి బజార్ ల కవి చిత్రకారుడు ఫోటో గ్రాఫర్ గా చివరి వరకు సమాజం కోసమే తల్లడిల్లిన ప్రజాకళాకారుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అలిశెట్టి రచనలు ఎందరికో స్ఫూర్తిని నింపాయని అలిశెట్టి జననం వారి రచనల జగిత్యాలకు తలమానికం అన్నారు సమాజంలో జరిగిన సామాజిక అంశాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా సులువైన భాషలో రచనలు చేశారని అలిశెట్టి విగ్రహానికి తన సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయిస్తానని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పద్మశాలి సేవా సంఘం సభ్యులు నాయకులు అలిశెట్టి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు...

### వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించిన జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి జనవరి 12 (వుదయం విలేఖరి) స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జనవరి 12 1863 – జూలై 4 1902 బెంగాలీలో షామీ బిబేకానందో ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడని అన్నారు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫోటోతో ఓటర్ల తుది జాబితా విడుదల...



కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ వారి నోటిఫికేషన్ నెంబర్ 1362/టీఎస్ఈసీ-యు ఎల్ బి ఎస్/2025 తేదీ 29 12 2025 నుండి తేదీ 7 1 2026 వరకు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పీజీ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం కోరుట్ల మున్సిపాలిటీ యొక్క 33 వార్డులు ఎన్నికలకు సంబంధించిన తుది ఫోటో ఓటర్ల జాబితా ప్రజలను అసెంబ్లీ ఓటర్ల లిస్టును అనుసరించి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ వారు ఒకటి 10 2025 తేదీ వరకు అర్హత కలిగిన ఫోటో ఓటర్ల జాబితాను తేదీ 12 1 2026 రోజున ప్రకటించుటకు ఆదేశించారు పై ఆదేశానుసారం తేదీ 12 1 2026 రోజున పురపాలక సంఘం కోరుట్ల యొక్క 33 వార్డుల తూది ఫోటోల జాబితా ప్రజలను మున్సిపల్ కార్యాలయం కోరుట్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయం కోరుట్ల తహసిల్దార్ కార్యాలయం కోరుట్ల నోటీసు బోర్డులపై ప్రజల సమాచారం ప్రకటించడం అయినదని మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన మూల గంగరాజం గౌడ్ ప్రమాదవశాత్తూ తాటి చెట్టు పై నుండి పడి మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రభుత్వం ద్వారా గంగరాజం కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు సర్పంచ్ గంగోత్రి పరశురామ్ గౌడ్ మాజీ సర్పంచ్ మహేశ్వర రావు
మాజీ ఎంపిటిసి రాజన్నశ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## వసంతోత్సవం...



కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ గోదాదేవి పాశురం అనంతరం తిరుప్పావై సేవా కాలం గోదాదేవి కళ్యాణం సందర్భంగా వసంతోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులకు పసుపు గంధంతో అభిషేకాన్ని ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహచారి వైదిక నిర్వహణలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలువేరి విజయకుమార్ చిట్యాల పద్మ ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆండాల్ గోస్టి బృందం సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు...

### వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నేతలు...

కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) వివేకానంద జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డు లో గల వివేకానందుని విగ్రహానికి భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ స్వామి వివేకానంద 1863 లో జన్మించి గొప్ప హిందూ సన్యాసి ఆధ్యాత్మిక నాయకుడు వేదాంత తత్వవేత్త సామాజిక సంస్కర్త ప్రఖ్యాత భక్త ఆయన గురువు రామకృష్ణ పరమహంస బోధనల ద్వారా ప్రభావితులై భారత దేశ సాంస్కృతి వేదాంతన్ని ప్రపంచానికి చాటి చెప్పారని ముఖ్యంగా 1893 చికాగో లో ఇచ్చిన చారిత్రాత్మక ప్రసంగం ద్వారా రామకృష్ణ మిషన్ స్థాపించి యువతలో ఆత్మవిశ్వాసం సేవాభావం దేశభక్తిని పెంపొందించారు ఆయన బోధనలు నేటికీ లక్షలాదిమందికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు 1893లో ప్రపంచ మతాల పార్లమెంటులో అమెరికా సోదర సోదరీమణులారా అని ప్రారంభించిన ప్రసంగం ప్రపంచవ్యాప్తంగా హిందూ మత గొప్పతనాన్ని చాటిచెప్పిందన్నారు రామకృష్ణ మిషన్ ద్వారా విద్యా సామాజిక సేవ నైతిక విలువలను ప్రోత్సహించడానికి వారు దోహదపడ్డారని నేడు ఆయన జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ



పట్టణ శాఖ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్ చెట్లపల్లి సాగర్ జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ పెండం గణేష్ బిజెపి సీనియర్ నాయకులు ఇందూరి సత్యం జక్కుల జగదీశ్వర్ చిరుమల్ల ధనుంజయ్ ఇందూరి తిరుమల వాసు రాచమడుగు శ్రీనివాసరావు సుదవేణి మహేష్ పోతుగంటి శ్రీనివాస్ జక్కుల ప్రవీణ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్ భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగిన మహేష్ ఉపాధ్యక్షులు ఉరుమళ్ళ బ్రహ్మం (నరేష్) మ్యాకల గణేష్ తోట రాజేశం ముల్క ఆంజనేయులు ఒల్లోజు నగేష్ కార్యదర్శి చెట్లపల్లి ఓం ప్రకాష్ గుద్దేటి రాజేందర్ కస్తూరి జ్ఞానేశ్వర్ ఉప్పులూరి రాఘవులు నవీన్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి ఉపాధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి ప్రేమ్ సాగర్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 2027-28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలలు ప్రారంభించాలి...

*డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు...*
*ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పై సమీక్ష...*
*ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థుల ను సిద్ధం చేయాలి...*
*యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం.*

జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) 2027–28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ప్రారంభించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్ నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు టి జి ఈ డబ్ల్యూ ఐ డి సి ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు టి జి ఈ డబ్ల్యూ ఐ డి సి అధికారుల తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు ఈ సమావేశానికి జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ ఎస్టీ బిసి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు




పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించాలని ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పని తీరు పురోగతి పై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని 2027–28 విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ అంశం పై జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి మధుసూదన్ జీవాకర్ రెడ్డి శ్రీనివాస్ ఆర్డీవోలు జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన డిఈఓ రామ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కళను నమ్ముకోండి... కళను అమ్ముకోకండి...

**బాధల బిందువును విశ్వకవితగా మార్చిన కవి అలిశెట్టి ప్రభాకర్**

**భారతీయ జనతా పార్టీకి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి**

జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి సందర్భంగా సోమవారం జగిత్యాల పట్టణంలోని స్థానిక అంగడి బజారు వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి అనంతరం డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ సోమవారం మహాకవి అలిశెట్టి ప్రభాకర్ పుట్టిన రోజు వేడుక మాత్రమే కాదు ఇది వర్ధంతి నివాళి మాత్రమే కూడా కాదు ఇది ఒక కవిత్వంను ఆయుధంగా మారిన రోజుకు గుర్తు అన్నారు ఈ తేదీ ఒక వ్యక్తిని కాదు ఒక కవితా దృక్పథాన్ని మళ్లీ మన ముందుకు తీసుకొస్తుందిని ఆ దృక్పథానికి పేరు అలిశెట్టి ప్రభాకర్ అన్నారు బాధ అనేది తప్పించుకోవాల్సినది కాద రాయాల్సినది అనే తొలి పాఠం అతడి జీవితాన్ని మలిచిందని అందుకే అతని కవితల్లో ప్రేమ తక్కువ ప్రజలు ఎక్కువ అన్నారు కళాకారులు కళను అమ్ముకోకండి కళను నమ్ముకోండి అది మిమ్మల్ని నడిపిస్తుందని గొప్పగా చెప్పిన వ్యక్తి అలిశెట్టి ప్రభాకర్ అన్నారు 1993 జనవరి 12న శరీరం ఆగిపోయింది కానీ కవిత్వం ఆగలేదు అలిశెట్టి ప్రభాకర్ ఒక వ్యక్తి కాదు ఒక దృక్పథం బాధను నిర్లక్ష్యం చేయవద్దు సమాజాన్ని చూడకుండా రాయకూడదు కవిత ప్రజలదే కావాలని ఈ మూడు సూత్రాలే
అతడి నిజమైన వారసత్వం జనవరి 12న అలిశెట్టి ప్రభాకర్ ని



స్మరించుకుంటూ వారికి నివాళులర్పించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ ముద్దం రాము మరిపెల్లి సాగర్ మేడిపల్లి పుష్ప రెడ్డి గాదాసు రాజేందర్ భోగ రాజు కుమార్ దూరిశెట్టి మమత సింగం పద్మ చేన్నాడి మధురిమ మామిడాల కవిత కడార్ల లావణ్య పిండేరు భాను ప్రియ నక్క జీవన్ కొక్కుల ధర్మేందర్ కుక్కల శ్రీకాంత్ బిజెపి జగిత్యాల పట్టణ జిల్లా పదాధికారులు పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నలంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్...

జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ నలంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేసి విద్యార్థినులు తయారు చేసిన తినుబండారాలు స్వీట్లను పరిశీలించి విద్యార్థులను అభినందించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన పౌష్టిక ఆహారంతో ఆరోగ్యం ఉంటామని ఇంట్లో వంటకాలు కూరగాయలతో ఆరోగ్యంగా ఉ ంటారన్నారు నేటి ప్రపంచీకరణ వల్ల ఫాస్ట్ ఫుడ్ జంక్ ఫుడ్ వల్ల మనుషుల్లో మధుమేహం



ఊబకాయం ప్రభావం ఎక్కువగా వస్తుందని వందల రకాల వంటలు ఈరోజు ప్రదర్శన చేయడం చాలా సంతోషదాయకమన్నారు సంక్రాంతి పండగ సందర్భంగా విద్యార్థులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ నలంద రామకృష్ణ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ రామకృష్ణ జంబర్తి రాజ్ కుమార్ చెట్పల్లి సుధాకర్ వైస్ ప్రిన్సిపాల్ సురేష్ అధ్యాపకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తి దాయకం...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పాత 45వ వార్డులో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ నాయకులు గట్టు సతీష్ బోడ్ల జగదీష్ పిప్పరి అనిత పోతునుక మహేష్ రాజగోపాల చారి కౌన్సిలర్ లు నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## గోదా రంగనాథుల కళ్యాణం...





మెట్ పల్లి జనవరి 12 (వుదయం విలేఖరి) మెట్టుపల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు
ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని సన్మానించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) ఇటీవల కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన వైద్యులు అంజనీకుమార్ ను సోమవారం కరీంనగర్ లో గల స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువాడి కృష్ణారావు అంజనీ కుమార్ ను శాలువాతో సన్మానించి పూల బోకెను అందజేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు అంజనీ కుమార్ జోగిని పెల్లి రఘునందన్ రావు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## డే కేర్ సెంటర్ ప్రారంభం...




జగిత్యాల జనవరి 12 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఒంటరిగా ఉన్న సీనియర్ సిటీజన్స్ (వృద్ధుల) కోసం బైపాస్ రోడ్డులో వయోవృద్ధుల సంక్షేమ శాఖ తరపున డే కేర్ సెంటర్ ను సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి బి నరేశ్ మాట్లాడుతూ వృద్ధులు సామాజికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ఈ డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారిగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ మంత్రి ఆడ్లూరి లక్ష్మన్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు జిల్లా ఆసుపత్రిలోని జెరియాట్రిక్ విభాగంతో డే కేర్ కేంద్రానికి లింక్ చేయడంతో వైద్య పరీక్షలతో పాటు ఫిజియో థెరపీ సేవలు కూడా వృద్ధులు పొందవచ్చని వివరించారు ఈకార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు పూసాల అశోక్ రావు ఎండి యాకూబ్ సత్యనారాయణ ఎండి ఇక్బాల్ నాయిని సంజీవ్ రావు కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం కథలపూర్ అధ్యక్షులు అల్లూరి బాపు రెడ్డి మల్యాల అధ్యక్షులు ముకుంద దేవారెడ్డి ఎఫ్ఆర్ఓ కొండయ్య సూపరెండేంట్ చంద్రమోహన్ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు